# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
25 జూన్ 2024

తెలంగాణ ప్రాంతీయం




సిఐటియు ఆధ్వర్యంలో

## కలెక్టరేట్ ముందు ధర్నా

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 24 (నినాదం న్యూస్):**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీకి చెందిన పట్టణ ప్రగతి,హరితహారం కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తు కార్మికులు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేసి అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతు బెల్లంపల్లి మున్సిపాలిటి పరిధిలో పట్టణ ప్రగతి హరిత హారం మొక్కల పెంపకం,పార్క్ పరిశుభ్రత చేసేందుకు15మంది మహిళ కార్మికులు గత 5సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నారని,ఈ సంవత్సరం మున్సిపల్ కమిషనర్ వారిని ఆకస్మాత్తుగా విధుల నుండి తొలగించడంతో కుటుంబాలను రోడ్డున పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఉద్యోగాలే జీవనాధారంగా వారి కుటుంబాలను పోషించుకుంటున్న వారిని ఉద్యోగాల నుండి తొలగించడం అన్యాయమని అన్నారు.గత ఐదు సంవత్సరాలుగా లేని బడ్జెట్ లోటు కొత్తగా ఇప్పుడు మున్సిపాలిటీ బడ్జెట్ లేదనే పేరుతో వారిని తొలగించడం సమంజసం కాదని అన్నారు.వారిని తిరిగి వీధుల్లోకి తీసుకోవాలని గత 5నెలలుగా ఎమ్మెల్యే,మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్ ల చుట్టు తిరిగినా వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని అన్నారు. వారిని కాదని కొత్త వాళ్లను విధుల్లోకి తీసుకు నేందుకు సన్నాహాలు చేస్తున్నారని సమాచారం తెలుస్తుందని అన్నారు.వారి కుటుంబాలను రోడ్డున పడేసే ఇలాంటి చర్యలకు పూనుకోవద్దని కోరారు.ఈ విషయమై జిల్లా కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యే,మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు స్పందించి వారికి న్యాయం చేయాలని కోరారు. యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు లావణ్య లత,కార్మికులు రాధ,భాగ్య,రేణుక,శారద,లక్ష్మణ్, నీల,రమ,వనజ,గంగ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పొదుపును అలవర్చుకోవాలి

**సిర్పూర్, జూన్ 24(నినాదం న్యూస్):**
విద్యార్థులు చిన్నతనం నుంచి పొదుపును అలవర్చుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నరసింహస్వామి అన్నారు. సోమవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కౌటాల శాఖ ఆధ్వ ర్యంలో స్థానిక భారతీ విద్యా మందిర్ పాఠశాలలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖ నిర్వహణ అధికారి నరసింహ స్వామి మాట్లాడుతూ పిల్లలు చిన్నప్పటి నుంచే పొదుపు అలవాట్లు నేర్చుకోవాలని, ఆర్థిక క్రమశిక్షణను కలిగి ఉండాలని తెలిపారు. పిల్లలు ఇప్పటినుండే పొదుపు చేసుకొని చిన్నచిన్న మొత్తాన్ని వారి వారి బ్యాంకు ఖాతాలలో నిలువ చేసుకున్నట్లయితే, భవిష్యత్తులో వారి అవసరాలకు ఆ డబ్బు ఉపయోగపడుతుందని అన్నారు. విద్యా ర్థులు క్రమశిక్షణతో మెలిగి చదువులలో ఉన్నత మైన మార్కులు సంపాదించి తల్లిదండ్రులకు సమాజానికి ఊరికి మంచి పేరు తేవాలని తెలియ జేశారు. ఈ సంవత్సరం ఎండలు అత్యధికంగా ఉన్నందున తరచుగా నీరు త్రాగడం చేయాలని తద్వారా ఎండదెబ్బ లాంటి రోగాల బారిన పడకుండా ఉంటారని తెలియజేశారు. బ్యాంకు ద్వారా నియమించబడిన ఫ్లాక్ కౌన్సిలర్ ఎల్. ప్రేమ్ రావు మాట్లాడుతూ మొబైల్ ఫోన్లను ఎక్కడ పడితే అక్కడ చార్జింగ్ పెట్టుకోవద్దని తద్వారా జరిగే సైబర్ మోసాలకు లోను కావద్దన్నారు.

ప్రజా సమస్యల

## సత్వర పరిష్కారానికి మండల ప్రజావాణి



-ఎక్కడి సమస్యలకు అక్కడే పరిష్కారం

-గ్రామ స్థాయిలోనే సమస్యలు పరిష్కారం కావాలి

-కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**నల్గొండ బ్యూరో, జూన్ 24(మెట్రో న్యూస్):**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి మండల ప్రజావాణి అని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.మండల స్థాయిలో మొదటి సారి పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న ప్రజావాణి లో భాగంగా సోమవారం చింతపల్లి మండల ప్రజా వాణి కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ఎక్కడి సమస్యలకు అక్కడే పరిష్కారం ..గ్రామ స్థాయిలోనే సమస్యలు పరిష్కారం కావాలన్నారు. మండల స్థాయి ప్రజావాణి పై మండల అధికారులు,గ్రామ పంచాయతీ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ప్రతి సోమవారం రెగ్యులర్ గా ప్రజావాణి నిర్వహించాలి.ప్రతి ఫిర్యాదును క్షుణ్ణం గా చదవాలి. పరిష్కారం అయ్యేవి వెంటనే పరిష్కరించాలి.లేకుంటే పిర్యాదుదారుకు స్పష్టంగా చెప్పాలని సూచించారు. ప్రతి సోమ వారం మధ్యాహ్నం పంచాయతీ కార్యదర్శులతో సమన్వయ సమావేశం నిర్వహించాలి. ఆ సమావేశంలో రాబోయే వారం, నెలలో చేయాల్సిన పనుల గురించి చర్చించాలి. ఎన్నికల వలన రెగ్యులర్ కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడిందని,6 నెలల తర్వాత తిరిగి పాలనపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించే అవకాశం కలిగిందని దీనిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అధికారులను కోరారు. కొత్త ప్రభుత్వం ప్రజా పాలన పథకంకింద వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నది. ఇదివరకే ఉచిత బస్సు,గృహ జ్యోతి,ఆరోగ్య శ్రీ, పథకాలు అమలు చేసింది. తక్కినవి కూడా అమలు చేయడం జరుగుతున్నదన్నారు.ప్రజాపాలన కింద లబ్ది నేరుగా లబ్ధిదారుకే చేరాలన్నారు. మండల, గ్రామ స్థాయి లో రెగ్యులర్, శానిటేషన్, విద్య,వైద్యం, వ్యవసాయం తదితర కార్యక్రమాలు నిరంతరం కొనసాగలన్నారు. ప్రజా పాలన పథకాల అమలుకు ప్రాధా న్యత ఇవ్వాలి. ప్రతి గ్రామంలో ప్రజా పాలన కింద లక్ష్యాన్ని నిర్దేశించాలి. ధరణి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.నిజమైన రైతు పట్టా కోసం ఇబ్బంది పడరాదని హెచ్చరిం చారు.పథకాల అమలులో పంచాయతీ కార్యదర్శిది ప్రధాన పాత్ర అని, ఆయా పథకాల కింద గ్రామ స్థాయిలో లబ్ధిదారులను గుర్తించాలి.పంచాయతీ కార్యదర్శికి 2 నెలల్లో గ్రామం పై, భూములు అన్నింటి పై పట్టు రావాలి. గ్రామ పంచాయతీ టీమ్ చురుకుగా పని చేయాలన్నారు.టీమ్ కు గ్రామంలోని ప్రతి వ్యక్తి పై అవగాహన కలిగి ఉండాలి.గ్రామ స్థాయిలో కానివి మండల స్థాయికి రావాలి,గ్రామ పంచాయతీ టీమ్ బలోపేతం కావాలి.రానున్న రోజుల్లో పంచాయతీ కార్యదర్శి పాత్ర చాలా ముఖ్య గ్రామ పంచాయతీలో మినీ సెక్రటేరియట్ లాగా పని చేయాలి.ప్రతి అంశం పై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇస్తామన్నారు.

**మీకు చేయుతగా మేముంటాం**

గ్రామ పంచాయతీలో జరిగే పనులు సవ్యంగా జరగాలి.ఎలాంటి ఫిర్యాదులు రావద్దు.ప్రజల వద్దనుండి స్వయంగా ఫిర్యాదులు స్వీకరించి జిల్లా కలెక్టర్ పరిష్కరించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులను తన వద్దకు పిలిపించుకుని సమస్యల పై చర్చించి చర్యలు తీసుకున్న కలెక్టర్.



అమీనాపురం గ్రామంలో

## వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**కేసముద్రం జూన్ 24 (నినాదం న్యూస్):**
కేసముద్రం మండల కేంద్రంలో అమ్మినా పురం గ్రామం లో శ్రీ భూ నీల సమేత వెంకటే శ్వర స్వామి ఆలయంలో జరుగుతున్నటువంటి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు కార్యక్రమాలు 08-00 గంటలకు బాల భోగ ము, వేద విన్నపము,,ద్వారతోరణ ధ్వజకుంభ ఆరాధన,చతుస్థానార్చన,మహకుంభ ప్రతిష్ఠ,అగ్ని ప్రతిష్ఠ,మూల మంత్రహవనము, ,గరుడపట అధివాస హోమము,పూర్ణాహుతి, ధ్వజారోహ ణము, బలిహరణ తీర్థ ప్రసాద గోష్ఠి.... ..సాయంత్రం కలశారాధన నిత్యవిది హోమ ము, దేవతా ఆహ్వానము నైవేద్యం బలిహరణ



మంగళాశాసనం తీర్థ ప్రసాద గోష్టి ఈ యొక్క కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయ డం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న టువంటి వారు ఓలం రాజు అంబటి మహేందర్ రెడ్డి బచ్చు పరమేశ్వర్ చీకటి వెంకటరమణ సయ్య బాణాల నాగరాజు శ్రీరామ్ సంతోష్ నరసయ్యసామ ప్రకాష్ లు పాల్గొనడం జరిగింది

## మైసమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి



**మహేశ్వరం, జూన్ 24 (నినాదం న్యూస్):**
రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం గ్రామపంచాయతీ మైసిగండి జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జటావత్ హుస్సేన్ నాయక్ మైసిగండి మైసమ్మ దేవాలయాన్ని సందర్శించారు. సందర్భంగా ఆయన కుటుంబ సభ్యుల, స్నేహితులు పార్టీ శ్రేణులు సభ్యుల మధ్య ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లుగా హుస్సేన్ నాయక్ తెలిపారు. అమ్మవారి ఆశీర్వాదంతో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశంతో దినదిన అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత చింతన అలవర్చుకోవాలని దైవ మార్గంలో ని సన్మార్గం ఉంటుందని లోక కల్యాణం కోసం నిర్వహించిన అమ్మవారి పాలాభిషేకం ప్రత్యేక పూజలు రాష్ట్ర ప్రజలను కాపాడుతుందని తెలిపారు. అమ్మవారి ఆశీర్వాదంతో గెలుపు సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలన్నారు. అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటుందన్నారు ఆలయ అభివృద్ధి భక్తుల సహకారంతో అభివృద్ధి చెందుతుందన్నారు.

## యువజనుల సమస్యలపై డి.వై.యఫ్.ఐ హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సర్వేలో

### జిల్లా వ్యాప్తంగా యువకులకు రాష్ట్ర ప్రభుత్వ. డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్



**మహేశ్వరం, జూన్ 24 (నినాదం న్యూస్):** జంగంమెట్ డివిజన్లో యువజనుల సమస్యలపై డి.వై.యఫ్.ఐ ఆధ్వర్యంలో గ్రామాలలో, పట్టణాలలో, బస్తీలో సర్వే నిర్వహిస్తున్నట్లు,సర్వేలు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్ మాట్లాడుతూ హైదరాబాద్ పట్టణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం యువకులు ఉపాధి లేక ఉన్నారు పీజీలు డిగ్రీలు ఇంటర్మీడియట్ టెన్త్ క్లాస్ చదువుకొని ఈరోజు షాపింగ్ మాల్ లో స్విగ్గి జొమాటోలు ఓలా ఉబర్ చిన్న చిన్న పనులు చేసుకుంటూ పని చేసుకుంటున్న పరిస్థితి ఉంది మరికొందరు యువకులు ఖాళీగా ఉంటూ తల్లిదండ్రులపై భారాలు పడుతూ పెడుదారిన మద్యం వైపు డ్రగ్స్ సిగరెట్లు బానిసలు అవుతున్నారు తెలంగాణ రాష్ట్ర భారత ప్రజాతంత్ర యువజన సమైక్య(డివైఎఫ్ఐ),సర్వేలలో వచ్చిన సమస్యలపై పోరాటల రూపకల్పన చేసేందుకు రాష్ట్ర కమిటీ కార్యాచరణ తీసుకుందని ఆయన తెలిపారు.అలాగే కేంద్రం ప్రభుత్వం నీట్ పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని ఆయన అన్నారు.దేశ భవిష్యత్తుతో మోడీ చలగాటమాలడం సరికాదన్నారు దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే విద్యార్థుల పరీక్షలలో పద్ధతులు వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు బిజెపి అధికారంలో ఉన్నంటి రాష్ట్రాల్లోనే ఎందుకు పేపర్ లీకేజీలు అవుతాయని ఆయన ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా పరీక్ష కన్నా ముందే పేపర్ల లీకేజ్ అవుతుంటే ఆట బొమ్మలాడుతున్నట్లుగా వ్యవహరించే తీరు సరైన పద్ధతి కాదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సర్వేలో భాగంగానే డివైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీ విద్యార్ధులను, యువకులను చైతన్య వంతం చేస్తూ హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పించాలని. డ్రగ్స్ మాఫియా అని అంతం చేసేవరకు డివైఎఫ్ఐ కృషి ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డివైఎఫ్ఐ నాయకులు శ్రీను మహేష్ రాజేష్ మరియు స్థానిక యువకులు దితరులు పాల్గొన్నారు

## కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**- 10 లక్షల మేరకు ఆస్తి నష్టం**

**- విలువైన భూమి పట్టా పాస్ బుక్ పత్రాలు అగ్నికి ఆహుతి**

**డోర్నకల్ జూన్ 24(నినాదం న్యూస్ ):**

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచర్ల శివారు కొట్య తండా గ్రామ పంచాయతీ జల్ తండా లో కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో మాలోత్ గణేష్ మాజీ వార్డ్ మెంబెర్ ఇల్లు పూర్తిగా దగ్ధం అవడంతో 10 లక్షల ఆస్తి నష్టం జరిగిందని,భూమి పట్టా పాస్ బుక్ విలువైన పత్రాలు అగ్నికి ఆహుతి అయ్యాయి.కావున ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకుంటున్నారు.తోటి డ్రైవర్ కు ఆర్థిక సాయం అందించిన కేసముద్రం యూనియన్ సభ్యులు

## తోటి డ్రైవర్ కు ఆర్థిక సాయం అందించిన కేసముద్రం యూనియన్ సభ్యులు

### -మండల టాక్సీ డ్రైవర్స్ అధ్యక్షుడు పింగిలి సంతోష్ కుమార్

**కేసముద్రం జూన్ 24 (నినాదం న్యూస్):** కేసముద్రం మండల టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొద్దిరోజుల కింద రోడ్డు ప్రమాదంలో గాయపడినటువంటి రాజనపల్లి గ్రామానికి చెందిన కోమటిరెడ్డి వేణు ని పరామర్శించి మన యూనియన్ సభ్యులు చేసినటువంటి ఆర్థిక 20000/- సహాయం మొత్తాన్ని అందించి మనోధైర్యాన్ని కల్పించడం జరిగిందిమన మిత్రునికి కష్టం వచ్చింది అనగానే మేమున్నామంటూ ఆర్థిక సాయం చేసినటువంటి మన యూనియన్ గ్రూప్ సభ్యులందరికీ మరొకసారి పేరుపేరునా ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పింగిలి సంతోష్ . మరియు కార్యదర్శి నాగుల్, సహాయ కోశాధికారి నాగేల్లి సురేందర్, కార్యవర్గ సభ్యులు సిలువేరు గణేష్, మరియు యూనియన్ సభ్యులు రావుల అనిల్ బోద రమేష్ పాల్గొనడం జరిగింది

# నాటు సారా కేసులో జరిమానా, బైండోవర్

భీమదేవరపల్లి జూన్ 24
(నినాదం న్యూస్)



గుడుంబా అమ్మినటువంటి నలుగురు మహిళలకు 1,80,000 జరిమానా.. వివరాల్లోకి వెళితే వారం రోజుల కిందట ముల్కనూర్ లోని వడ్డెర కాలనీకి చెందిన ఐదుగురు మహిళలు లక్ష్మీ, రేణుక, స్వరూప, కొమరమ్మ, సరోజన నాటుసార కాస్తున్నారనే పక్కా సమాచారంతోనే కాజీపేట ఎక్సైజ్ సి ఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో దాడులు జరుపగా అధికారులు రాకను గమనించిన ఆ ఐదుగురు మహిళలు అక్కడి నాటు సారా కాసే ప్రాంతంలో అక్కడినుట్టంటి పరికరాలను, వస్తువులను వదిలేసి పారిపోవడంతో గత వారం రోజుల నుంచి వారంతా కూడా ముల్కనూరు వదిలి బయట పరారీ లో ఉన్నందున అందులో లక్ష్మీ, స్వరూప , రేణుక, కొమరమ్మ లను పట్టుకుని , వారిపై కేసులు నమోదు చేసి సోమవారం రోజు భీమదేవరపల్లి తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ ఎదుట హాజరు పరిచారు. నలుగురు మహిళలకు 1,80,000 జరిమానా విధించినట్లు ఎక్సైజ్ సి ఐ తెలిపారు. వారందరిపై కూడా గతంలో గుడుంబా కేసులు నమోదయి ఉన్నాయి అన్నారు, ఇకముందు ఎలాంటి నాటు సారా తయారీ కానీ, అమ్మడం కానీ చేయమని చెప్పి స్థానిక తహసిల్దార్ ముందు బైండోవర్ చేశారు, పాత కేసులు ఉండడం, మళ్లీ అదే కేసులో పట్టుబరడం తో కాజీపేట ఎక్సైజ్ శాఖ వారందరికీ బ్రీచ్ కేసు కింద 1,80,000 జరిమానా విధించినట్లు సి ఐ చంద్రమోహన్ తెలిపారు. మరొక మహిళ సరోజనను తొందరలోనే పట్టుకుంటామని సీఐ తెలిపారు .ఇకముందు ఎవరైనా ముల్కనూరు, వడ్డెర కాలనీ, రాంనగర్ తండా చుట్టుపక్క పరిసర ప్రాంతాల్లో ఎవరైనా తయారుచేసిన, అమ్మిన ,వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని అలాగే ఇప్పుడు ఎవరైతే బ్రీచ్ కేసులు అయిన వారందరూ కనుక తిరిగి నాటు సారా కేసులలో పట్టుబడినట్లైతే, వారందరి మీద పీడీ యాక్ట్ పెట్టే అవకాశాలు ఉంటాయని సి ఐ చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై మమత, హెడ్ కానిస్టేబుల్ ఖలీల్, పాల్గొన్నారు.

# పాఠశాలల బస్‌లను తప్పనిసరిగా పూర్తి కండిషన్‌లో ఉంచాలి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 24 (నినాదం న్యూస్):**



పాఠశాలలకు విద్యార్థులను చేర్చే బస్సు లలో నిబంధనలు ఉల్లంఘించినా,నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు మందమర్రి ఎస్ఐ మందమర్రి పోలీస్ స్టేషన్ లో డ్రైవర్ లకు పాఠశాలల బస్సుల కండిషన్ నిర్వహణపై అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతు ప్రతిరోజు వివిధ పాఠశాలలకు పిల్లలను తీసుకువెళ్లే పాఠశాలల వాహనాలను నిత్యం కండిషన్ లో ఉంచుకోవాలని సూచించారు.అదేవిధంగా వాహనాలకు ఫిట్నెస్,ఇన్సూరెన్స్,పర్మిట్,డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్,ఫైర్ సేఫ్టీ కిట్,ఫస్ట్ ఎయిడ్ కిట్ లు అన్ని తప్పనిసరిగా ఉండాలని,అంతేకాకుండా బస్సులను నడిపే డ్రైవర్ లు అందరు తప్పనిసరిగా యూనిఫాం వేసుకోవాలని తెలిపారు. ఇన్సూరెన్స్, పర్మిట్, అటెండర్ లేని బస్సులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అనుమతులు, సరైన పత్రాలు లేకుండా బస్సును నిబంధనలకు విరుద్ధంగా విద్యా సంస్థల బస్సులు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశా లలకు విద్యార్థులను తరలించే బస్సు లలో పరిమితికి మించి విద్యార్థులను తరలించకూడదని అటువంటి వాహనాలపై కఠి నంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

# జామకాయలు తెంపినందుకు బాలుడిపై దాడి



**చేవెళ్ల జూన్ 24 (నినాదం న్యూస్ ):-** ఇంట్లోని జామ చెట్టుకు జామకాయాలు తెంపుకున్నాడని బాలుడిపై విచక్షణ రహితంగా దాడి చేసిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం కేసారం గ్రామానికి చెందిన బేగరి రాములు కొడుకు యాదగిరి ( 12 సంవత్సరాలు) ఏడవ తరగతి చదువుతున్నాడు. తన స్నేహితులతో కలిసి ఆడుకుంటూ అదే గ్రామంలోని రిటైర్డ్ ఉద్యోగి పాశమ్మ గారి మధుసూదన్ రెడ్డి ఇంట్లోని జామ చెట్టుకు జామకాయలు కోస్తుండగా అది గమనించిన ఇం టి యజమాని బాలుడి ని పట్టుకొని కాళ్లు చేతులు తాళ్లతో కట్టేసి విచక్షణ రహితంగా కాళ్లతో తనడం కర్రలతో కొట్టడం చేశాడని బాలుడి తల్లిదండ్రులు వాపోయారు. బాలుడు తల్లిదండ్రులు గ్రామస్తులు ఇదేమిటి అని గ్రామంలో పంచాయతీ పెడదాం అక్కడికి రమ్మని పిలిస్తే రిటైర్డ్ ఉద్యోగి మధుసూదన్ రెడ్డి కుమారుడు జగన్మోహన్ రెడ్డి మీ మాల మాదిగల తో మాట్లాడడం ఏంటి రా అని కులం పేరుతో తిడుతూ దిక్కున చోట చెప్పకుండానే బెదిరించాడని తల్లిదండ్రులు వాపోతున్నారు. షాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు కేసు నమోదు చేయకుండా అతిత్సాహం వహించారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కుల సంఘాలు ప్రజా సంఘాలు జరిగిన సంఘటనపై సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు దిగివచ్చి ఎట్టకేలకు కేసు నమోదు చేశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసినట్టు శాబాద్ సిఐ కాంత్ రెడ్డి తెలిపారు.

# బాధిత కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సాయం

**కేసముద్రం జూన్ 24 (నినాదం న్యూస్):**



కేసముద్రం మండల టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొద్దిరోజుల కింద రోడ్డు ప్రమాదంలో గాయపడినటువంటి రాజనపల్లి గ్రామానికి చెందిన కోమటిరెడ్డి వేణు ని పరామర్శించి మన యూనియన్ సభ్యులు చేసినటువంటి ఆర్థిక 20000/- సహాయం మొత్తాన్ని అందించి మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది.మన మిత్రునికి కష్టం వచ్చింది అనగానే మేమున్నామంటూ ఆర్థిక సాయం చేసినటువంటి మన యూనియన్ గ్రూప్ సభ్యులందరికీ మరొకసారి పేరుపేరునా ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పింగిలి సంతోష్ . మరియు కార్యదర్శి నాగుల్, సహాయ కోశాధికారి నాగేల్లి సురేందర్, కార్యవర్గ సభ్యులు సిలువేరు గణేష్, మరియు యూనియన్ సభ్యులు రావుల పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి



అల్వాల్, జూన్ 24 (నినాదం న్యూస్) ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ఒక వేదికని అల్వాల్ డిసి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి లో ఫిర్యాదులు స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి. బిజెపి సీనియర్ నాయకుడు మాజీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దండుగుల వెంకటేష్ ,మల్కాజిగిరి కోకన్వీనర్ మల్లికార్జున గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ముఖ్యంగా వల్లబ్ నగర్ లోని సబ్ రిజిస్టర్ ఆఫీస్ ను అల్వాల్ ప్రాంతం నకు తరలించే కృషి చేయాలన్నారు. అక్కడతగు వసతులు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రతి మండలంలో సబ్ రిజిస్టార్ ఉంటుందని అల్వాల్ లోనే లేకపోవడం శోచనీయమని వారు పేర్కొన్నారు .అల్వాల్ ప్రాంతం వారికి 13 కిలోమీటర్ల దూరంలో ఉన్న సబ్ రిజిస్టార్ ఆఫీస్ ఎక్కడ ఉన్నదో అల్వాల్ ప్రజలకు ఇంకనూ తెలియదని ఇందుకుగాను అధికారులు తగు చర్యలు, ఉన్నారు. సబ్ రిజిస్టర్ ఆఫీస్ లేకపోవడంతో అల్వాల్ ప్రాంత తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలియపరిచారు. సబ్ రిజిస్టర్ ఆఫీస్ ను అల్వాల్ కు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని అల్వాల్ మండల ప్రాంతానికి ప్రజలకు మేలు చేసినట్లు అవుతుందని, వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏఎంసీ నర్సింహారెడ్డి, స్వామి, నారాయణ, సాంబయ్య, బిజెపి నాయకులు మల్లికార్జున యాదవ్ ,అజిత్ సాయి జేఏసీ నాయకుడు సురేందర్ రెడ్డి, ఆనంద్, జస్వంత్ ,ప్రదీప్ రమేష్ మొయ్యి సుజాత ,పద్మిని పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కాపాడేందుకు చర్యలు తీసుకోవాలంటూ వినతి



**మునగాల,జూన్ 24 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలో ఉన్న వివిధ రకాల ప్రభుత్వ భూములను కాపాడాలని మునగాల తహసిల్దార్ ఆంజనేయులు కు నరసింహపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ సోమవారం వినతి పత్రం అందజేశారు. మునగాల తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కార్యక్రమం సందర్భంగా వేమూరి మాట్లాడుతూ....మండల పరిధిలోని గ్రామాలలో ఉన్న వివిధ దేవాలయాల భూములు. వక్ఫ్ బోర్డు భూములు,చెరువు శిఖాలు, గ్రామ కంఠం భూములు, అసైన్డ్ భూములతో పాటు,వివిధ రకాల ప్రభుత్వ భూములను సర్వే చేపించి హద్దురాళ్లను ఏర్పాటు చేసి ఆయా భూముల వద్ద సర్వే నెంబర్లు, విస్తీర్ణంతో సహా సూచిక బోర్డులను ఏర్పాటు చేసి ఆయా గ్రామ పంచాయతీలలో,ఆయా దేవాలయాల వద్ద,అట్టి వివరాలను బహిరంగపరచి, అట్టి భూములు అన్యాక్రాంతం కాకుండా అక్రమ రిజిస్ట్రేషన్లు కాకుండా,కాపాడి,ఆయా గ్రామాలలో ఉన్న దేవాలయాల అభివృద్ధికి,అదేవిధంగా ఆయా గ్రామాలలో ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేసేందుకు గ్రామానికి అవసరమైన మేరకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోని మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తహసిల్దార్ ఆంజనేయులు ను. కోరినట్లు సత్యనారాయణ తెలిపారు.

# గడువులోగా సీఎంఆర్ బియ్యం ఇవ్వాలి - ఆర్డీవో సూర్యనారాయణ



**మునగాల,జూన్ 24 (నినాదం న్యూస్):**
సీఎంఆర్ రైస్ బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి అప్పగించకపోతే మిల్లర్లపై తగు చర్యలు తీసుకుంటామని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. సోమవారం మునగాల మండల కేంద్రంలో ఉన్న నాగార్జున,మహాలక్ష్మి, శ్రీ బాలాజీ రైస్ మిల్లులో కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ రెవిన్యూ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ఆయా మిల్లుల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...నిర్ణీత గడువులో గా సీఎంఆర్(సర్కార్ కష్టం మిల్లింగ్ సర్వీస్) బియ్యాన్ని నిర్ణీత గడువులోగా అందించాలని మిల్లు యాజమాన్యాలకి సూచించారు.వానకాలం, ఎండకాలం సీజన్‌లలో ధాన్యాన్ని ఐకేపీ, డీసీఎంఎస్, పీఏసీఎస్ ఆధ్వర్యంలో వడ్లను కొనుగోలు చేసిన సర్కారు కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కోసం మిల్లులకు అప్పగించిందనీ...కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కోసం పౌర సరఫరాల సంస్థ (సీఎస్‌సీ)కు, ఆహార భద్రత సంస్థ (ఎఫ్‌సీఐ)కు కేటాయించారు. మిల్లుల నుంచి వచ్చిన బియ్యాన్ని సివిల్ సప్లయ్, ఎఫ్‌సీఐ గోదాములకు తరలించి.. అక్కడి నుంచి నేరుగా రేషన్ లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సి ఉంది. అయితే మిల్లర్లు తమకు కేటాయించిన లక్ష్యాన్ని చేరుకోలేదని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా సీఎంఆర్ రైస్ ని అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంట మునగాల తహసిల్దార్ ఆంజనేయులు, గిర్దావర్ రామారావు తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ అభయ హస్తం ఏమాయే..?

### 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం

**భీమదేవరపల్లి జూన్ 24 (నినాదం న్యూస్) :**
అంబేద్కర్ అభయహస్తం పేరిట రూ.12 లక్షలు ఇస్తానని చెప్పి దళిత సామాజిక వర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ మారపల్లి సుధీర్ కుమార్ విమర్శించారు. సోమవారం మండలంలోని ముల్కనూర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆదివారం మాణిక్యపూర్ లో నిర్వహించిన అంబేద్కర్ విగ్రహా విష్కరణ సభలో రాజకీయాలు మాట్లాడింది కాంగ్రెస్ నాయకులు అని పేర్కొన్నారు. అంబేద్కర్ సభలో జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేయడాన్ని తప్పు పట్టారు. దళితుల పక్షాన అంబేద్కర్ సభలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తప్ప అని అన్నారు. అంబేద్కర్ సభ వేదికపై తన నుండి మైక్ తీసుకుని ఆమర్యాదగా ప్రవర్తించడం పట్ల మండిపడ్డారు. మంత్రి సమక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించానే తప్ప రాజకీయాలు మాట్లాడలేదని హితవు పలికారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో ఎంపీగా ఉన్నప్పటినుండి దళిత సామాజిక వర్గానికి చేసింది ఏమీ లేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం కోసం కష్టపడి, ఉద్యమాలు చేసి సాధించుకున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతుందని విమర్శించారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఏ యొక్క హామీని అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని ఆరు గ్యారంటీల అమలు అయ్యేవరకు విడిచి పెట్టేది లేదని హెచ్చరించారు. ఒపీపీ జక్కుల అనిత రమేష్ మండల అధ్యక్షులు మండల సురేందర్ అప్పని బిక్షపతి మాడుగుల అశోక్ సదానందం కనకం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



**అల్వాల్, జూన్ 24( నినాదం న్యూస్):**
వెంకటాపురం లోనివెంకటాపురం గ్రామం నందు కొలువు దీరిన శ్రీ పోచమ్మ దేవాలయం నందున 24 6 2024 తారీకు రోజున వార్షిక బ్రహ్మోత్సవ పూజా కార్యక్రమాలు నిర్వహించబడునుఇట్టి పూజ కార్యక్రమంలో ప్రజల్లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ కోరారు.పూజా కార్యక్రమాల వివరాలుఉదయం 7 గంటలకు గణపతి పూజ పంచగవ్య పూజ కలశ స్థాపన పూజా కార్యక్రమం ములుగురాట అమ్మవారికి పంచామృత అభిషేకం అలంకరణఉదయము 9 గంటలకు చండీ హెూమం మధ్యాహ్నం 12 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం ఆ పిమ్మట మధ్యాహ్నము 12:30 నుండి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుంది కావున భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి యొక్క వార్షిక బ్రహ్మోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి యొక్క తీర్థప్రసాదాలు అన్నప్రసాదాలు స్వీకరించి శ్రీ పోచమ్మ తల్లి వారి యొక్క కాశీ విశాలాక్షి అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి వారి యొక్క కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము

## చొప్పదండి ఎమ్మెల్యేకు పరమార్శ



**అల్వాల్, జూన్ 24 (నినాదం న్యూస్):** చొప్పదండి ఎమ్మెల్యేసత్యం ను పరామర్శించిన బుద్ధ పౌర్ణిమ చైర్మన్ మల్లేపల్లి లక్ష్మయ్య. ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు జవహర్, ఉద్యమకారు సురేందర్ రెడ్డి, మామిడి నారాయణ, పాల్గొన్నారు

## ఎమ్మెల్యే సంజయ్ దిష్టిబొమ్మ దహనం



**మెట్ పల్లి. జూన్ 24. నినాదం ప్రతినిధి :** పట్టణంలోని శాస్త్రి చౌరస్తా వద్ద మెట్టుపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల ఎంపీపీ మారు సాయి రెడ్డి అధ్యక్షతన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరినందున ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఎంపీపీ మారు సాయి రెడ్డి గారు మాట్లాడుతూ తక్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి . మళ్లీ జగిత్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ టికెట్ పై పోటీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మారు సాయిరెడ్డి , మల్లాపూర్ మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాస్, దేవ మల్లయ్య , మాజీ సర్పంచ్ లు పీసు తిరుపతి , కాట శ్రీధర్ , ఆరెళ్ల రాజగౌడ్ , బద్దం శేఖర్, కోరెపు రవి , మాజీ ఎంపిటీసి నోముల గంగాధర్, నాయకులు గడ్డం రాంరెడ్డి , ముదాం నర్సింమ్లు , పుల్ల జగన్ , ముత్యాల నరేష్ , కౌన్సిలర్ బంగారు కళ్ల కిషోర్ , డాకురి వెంకటేష్, కొన్లెపు శ్యామ్ ప్రసాద్ , బైరి రవికుమార్ , నరేష్ నందా , మద్దెల నాగేంద్రబాబు , గౌర్రె రంజిత్ , కోరెపు వెంకటేష్ , నల్ల భూమేష్ , బందెన రాజు , రోహిత్ మరియు బీ అర్ యస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు గాలికి వదిలేసి బూడిద రాజకీయం చేస్తున్న ఎమ్మెల్యే

**జమ్మికుంట, జూన్ 24 (నినాదం న్యూస్) :**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజా సమస్యలను గాలికి వదిలేసి బూడిద పంచాయితీ ముందు పెట్టుకొని పబ్బం గడుపు తున్నాడని జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, గత ఎన్నికల సందర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యేగా గెలిస్తే 1000 కోట్ల రూపాయలు తీసుకువచ్చి హుజూరాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసి కేవలం తెలంగాణ భవన్ కాలి ఉందని అక్కడ ప్రెస్ మీట్ లు పెట్టడం తప్ప హుజురాబాద్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏం లేదని శ్రీరామ్ శ్యామ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో దళిత బంధు 10 లక్షల రూపాయలకు కింద కొంతమంది లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు మాత్రమే వచ్చాయని



ఎన్నిసార్లు దళిత బంధు లబ్ధిదారులు అధికారులకు, నాయకులకు విన్నవించుకున్నప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదని వారు గుర్తు చేశారు. గత ప్రభుత్వం, హుజురాబాద్ నియోజకవర్గంలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ డబుల్ బెడ్ రూమ్ పథకం కింద హుజురాబాద్ పట్టణంలో జమ్మికుంట పట్టణంలో కమలాపూర్, డబల్ బెడ్ రూమ్ నిర్మాణం చేయడం జరిగింది. వాటిని ఇంతవరకు కూడా నిరుపేద కుటుంబాలకు కేటాయించకుండా చోద్యం చూస్తున్నారని వారు ఎద్దేవా చేశారు. జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో అప్పటి ఎమ్మెల్సీ ఇప్పుడున్న హుజురాబాద్ ఎమ్మెల్యే చేతుల మీదుగా పట్టాదారులకు ఇండ్ల స్థలం కేటాయించినప్పటికీ కూడా లబ్ధిదారులకు చేరలేదని వారు గుర్తు చేశారు. ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఎమ్మెల్సీ లో కిక్కు లేదని ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పనులు చేస్తానని హామీ ఇచ్చిన కౌశిక్ రెడ్డి కేవలం ప్రెస్ మీట్ లకే పరిమితమయ్యారని వారు గుర్తు చేశారు. గత ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కులు కల్యాణ లక్ష్మి చెక్కులు పంచడంలో తప్ప గతంలో చేసింది ఏమీ లేదని వారు గుర్తు చేశారు. హుజురాబాద్ ఎమ్మెల్యే గతంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని ఈ సందర్భంగా జెడ్పిటిసి డిమాండ్ చేశాడు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కేవలం బూడిద పంచాయతీ ముందేసుకుని పబ్బం గడుపుతున్నారని వారి సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు హుజురాబాద్ ప్రజా సమస్యలను పట్టించుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు చిత్తశుద్ధి ఉంటే దళిత బంధు రెండో విడత పథకం విడుదల చేయించాలని వారికి సూటిగా ప్రశ్నించారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రజా సమస్యల పైన స్పందించాలి తప్ప వ్యక్తిగత ఆరోపణ చేసుకొని ప్రజా సమస్యలను గాలికి వదిలేయడం కరెక్ట్ కాదని వారి సందర్భంగా గుర్తు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్న సమస్యలు స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు పట్టించుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ నియోజకవర్గంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లు పేదలకు పంచాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజలు రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

# బోయినపేటలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం..

**మంథని జూన్ 24 (నినాదం న్యూస్):**
మంథని మున్సిపాలిటీ పరిధిలోని బోయినపేటలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని బిజెపి టౌన్ అధ్యక్షుడు సబ్బని సంతోష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బోయినపేటలో అండర్ డ్రైనేజ్ , ఓపెన్ డ్రైనేజీ కాలువలు పూర్తిగా చెత్తతో నిండిపోవడం వల్ల మురికినీరు పళ్ళానికి ప్రవహించక డ్రైనేజీ నీరు రోడ్ల మీదికి వచ్చి ప్రవహిస్తున్నాయని, అన్నారు.నీరు రోడ్ల పైన ప్రవహిస్తున్న దృశ్యాలు అడుగడుగునా దర్శనమిస్తున్నాయి.. రెండు వారాల క్రితమే మంథని మున్సిపల్ నాయకులు బోయినపేటను సందర్శించినా వారికి మా సమస్యలు చెప్పిన ఎలాంటి పురోగతి లేదనీ అన్నారు.. మున్సిపల్ అధికారులు కేవలం నామమాత్రపు



చర్యలు చేపట్టి వెళ్ళిపోతున్నారనీ మళ్లీ మరుసటిరోజే ఈ సమస్య పునరావృతం అవుతుందన్నారు. వర్షాకాలం లో వచ్చే అంటు వ్యాధులకు బోయినపేట ప్రజలను బలికానివ్వద్దని అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ వ్యవస్థను ప్రతి వాడలో అమలు పరుస్తూ.. పెరిగిపోయిన దోమల నివారణకు తగు చర్యలు చేపట్టలనీ అన్నారు.చెత్తా నిర్వహణ కొరకు సరైన కుండీలు ఏర్పాటు చేయించి వెంటనే ఈ మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని ఆయన కోరారు.

## అక్రమ నిర్మాణలను వెంటనే కూల్చివేయాలి




**కరీంనగర్, జూన్ 24(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం లోని చింతకుంట గ్రామంలోని శాంతినగర్ లో గల 439 సర్వే నంబర్ల గల ప్రభుత్వ భూమి ప్రజల సౌకర్యం కొరకు బస్టాండు మరియు మినీ మార్కెట్ కోసం కేటాయించిన స్థలాన్ని భూకబ్జాదారులు దౌర్జన్యంగా ఆక్రమించుకొని గత ప్రభుత్వం రాజకీయ నాయకులు అండదండాలుతో ఇట్టి స్థలాన్ని కబ్జా చేసి బిల్డింగ్ నిర్మాణం చేసినారు. ఎన్నో దిన పత్రికలో ప్రచురించిన అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులకు దరఖాస్తులు చేసినప్పటికీ చర్యలు శూన్యం. ఇప్పటికైనా అధికారులు ఈ స్థలాన్ని పూర్తిస్థాయిలో విచారణ చేసి బస్టాండు మరియు మినీ మార్కెట్ కేటాయిస్తూ ఇట్టి అక్రమ నిర్మాణాలు చేసినటువంటి వారిపై చట్టపర మైన చర్యలు తీసుకోగలరని భీమ్ ఆర్మీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బోయినిపల్లి చంద్రయ్య ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## పొన్నం పై కొరివి వేణుగోపాల్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి




**కరీంనగర్, జూన్ 25 (నినాదం న్యూస్ ):**
ప్రజామిత్ర వ్యవస్థాప క అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ పొన్నం ప్రభాకర్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర్ డిమాండ్ చేశారు. స్థానిక నగరంలోని టి డబ్ల్యూ జె ఎఫ్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఓటమికి పొన్నం ప్రభాకర్ నైతిక బాధ్యత వహించాలని తమకు ఏం అర్హత ఉందని ప్రశ్నించారు. గతంలో పొన్నం ప్రభాకర్ విద్యార్థి నాయకుని గా, యూత్ కాంగ్రెస్ లీడర్ గా, పార్లమెంట్ ఎం పి గా ఉన్నారన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం ఆనాడు పార్లమెంటులో తన గొంతుకను వినిపించిన పొన్నం పై పెప్పర్ స్ప్రే ప్రయోగించిన తాను భయపడలేదాన్నారు. అలాంటి వ్యక్తి ని నైతిక బాధ్యత వహించాలని అనడం సబబు కాదన్నారు. కాంగ్రెస్ అధిష్టానం రాజేందర్ రావు ను గుర్తించి తనకు ఎం పి టికెట్ ఇచ్చిందన్నారు. కొద్దీ సమయంలో నే ప్రచారం చేసి రెండవ స్థానంలో నిలిచిన విషయం తమకు తెలియదా అని ప్రశ్నించారు. పొన్నం ప్రతినిధ్యం వహిస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గంలో బీజేపీ పై 28 వేల పై చిలుకు మెజారిటీ ఓట్లు వచ్చాయన్నారు. బి ఆర్ ఎస్ ఓట్లు బీజేపీ కి పడకపోతే కాంగ్రెస్ పార్టీ గెలిచేదన్నారు. బి ఆర్ ఎస్, బి జె పి పార్టీ లు కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీ ని ఓడించాయన్నారు. ఇప్పటి కైనా వేణుగోపాల్ పొన్నం చరిత్ర తెలుసుకొని మాట్లాడాలన్నారు.

## వీధి కుక్కల స్వైర విహారం

### -దాడిలో చిన్నారులకు గాయాలు



**భీమదేవరపల్లి జూన్ 24(నినాదం న్యూస్):**
వీధి కుక్కల దాడిలో చిన్నారులకు తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని కొప్పూరు గ్రామంలో చోటుచేసుకుంది. సోమవారం గ్రామంలోని వీధి కుక్కల దాడిలో చిన్నారులు కొమ్ముల నందగోపాల్ (8), ఊట్కూరి మనస్విని (3) తీవ్రంగా గాయపడ్డారు. దీంతో చిన్నారులను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. ఇంటి పరిసరాల్లో ఆడుకుంటున్న చిన్నారులపై వీధి కుక్కలు ఒక్కసారిగా దాడికి తెగబడ్డాయని, స్థానికులు అప్రమత్తం కావడంతో చిన్నారులకు పెను ప్రమాదం తప్పింది. గ్రామంలోని రోడ్లపై వీధి కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ దాడులు చేయడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వీధి కుక్కల సంచారాన్ని నియంత్రించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ

### - రామగిరి మండల సోషల్ మీడియా కో కన్వీనర్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్

రామగిరి, జూన్ 23 (నినాదం న్యూస్):
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న రైతు రుణమాఫీ కార్యక్రమం సాహసోపేత నిర్ణయమని రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడారు. రుణమాఫీతో అనేకమంది పేద రైతులు కష్టాలనుంచి



బయటపడతారని తెలిపారు. గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పదేళ్ల కాలంలో రుణమాఫీని ఆరేడు విడతల్లో చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయబోతున్నారని తెలిపారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం ఒక కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ అన్నారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అధికారులను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**నినాదం ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా పాలన అధికారి , ఎస్పీ , డి.ఎఫ్.ఓ లను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీర ఆత్మారాం నాయక్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కి గ్రామీణ ప్రాంతాల్లోని అనేక గ్రామాల్లో, తండాల్లో రోడ్డు సౌకర్యం , మరమ్మత్తుల గురించి విన్నవించడం జరిగింది. శాంతి భద్రత ,పోడు భూముల సమస్య పరిష్కార మార్గాల గూర్చి జిల్లా ఎస్పీ, డీఎఫ్ఓ ల కు చర్చించామని తెలిపారు. సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగులోత్ రవి నాయక్, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు మెహబూబ్ అలీ, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు రాథోడ్ రూపులాల్ నాయక్, ఉత్తమ్ నాయక్, వెంకట్ , రాథోడ్ జలపతి , తిరుపతి,మోహన్ , శివాజీ, శంకర్ పాల్గొన్నారు.